జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 1 | జూన్ | 2025 • పేజీలు : 5

## ఆయిల్ ఫామ్ సాగుకి ఇబ్బంది అవుతుంది

- దిగుమతి సుంకం తగ్గింపు సరైన నిర్ణయం కాదు
- కేంద్రం తన నిర్ణయాన్ని పునః సమీక్షించాలి... రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- స్వదేశీ నూనె ఉత్పత్తిని ప్రోత్స హించాలని కేంద్రానికి లేఖ రాసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



**అశ్వారావుపేట, మే 31, ప్రజాజ్యోతి:** క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని తగ్గించాలన్న

మిగతా 2 లో...

**● 10 ఏళ్లలో సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయని బిఆర్ఎస్ ప్రభుత్వం ● రాజీవ్ యువ వికాసం ద్వారా గిరిజనులకు ప్రత్యేకంగా వెయ్యి కోట్ల నిధులు మంజూరు ● గిరిజనుల హక్కుల ఆత్మగౌరవం కాపాడేందుకే నల్లమల్ల డిక్లరేషన్ ● ఆదివాసి గిరిజనుల శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**





2 లో..

### ఆత్మగౌరవం, సమ సమాజం

# కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం



## గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో శ్రమదానం చేసిన మంత్రి పొంగులేటి

- ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- మొక్క నాటిన మీనాక్షి నటరాజన్

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 31, ప్రజాజ్యోతి:** మండలంలోని కిన్నెరసాని వద్ద గల గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం శ్రమదానం చేశారు. ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి స్వయంగా పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తను ఎత్తివేసి శుభ్రం చేశారు. అదేవిధంగా ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ ప్రాంగణంలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో మహబూబా బాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఐటీడీఏలో గిరిజన మ్యూజియం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

- భద్రాచలం ఐటీడీఏకు రూ.కోటి నజరానా



**భద్రాచలం, మే 31, ప్రజాజ్యోతి :** భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో గిరిజన మ్యూజియం అభివృద్ధికి మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్(మోట) న్యూఢిల్లీ వారు రూ.కోటి నజరానా ప్రకటించినట్లు ఐటీడీఏ పీవో రాహుల్ తెలిపారు. శనివారం తన చాంబర్లో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు, అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న తనకు యూనిట్ అధికారులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ అంతరించిపోతున్న ఆదివాసీ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం గిరిజన యువత తెలుసుకుని ఆ సంప్రదాయాలను కొనసాగించేలా

మిగతా 2 లో...

## కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం, వర్క్ షాప్ లను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్



**కొత్తగూడెం సింగరేణి, మే 31, ప్రజాజ్యోతి :** సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా 3ఇంక్లైన్ నందు నిర్మించిన జనరల్ మేనేజర్ కార్యలయం,ఏరియా వర్క్ షాప్ లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,ఆర్ధిక, ప్రణాళిక, ఇంధనశాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు,సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ శనివారము ప్రారంభోత్సవ కార్య క్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భముగా వారు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తెలంగాణ రాష్ట్రానికి తల మానికం అని ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తున్న కార్మికులకు అభినందనలు తెలిపారు. సింగరేణి పరి వాహక ప్రాంతంలో ఉన్న బొగ్గు గనుల బ్లాకులను ఇతర సంస్థలకు వెళ్లకుండా సింగరేణికి ఆ బ్లాకులు వచ్చేలా

మిగతా 2 లో...

## ఆయిల్ ఫామ్ సాగుకి ఇబ్బంది అవుతుంది



(మొదటి పేజీ తరువాయి...)

కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖండించారు. శనివారం పత్రికలకు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనార్థం దిగుమతి సుఖాన్ని 27 శాతం నుంచి 40 శాతానికి పెంచాలని కేంద్ర ప్రభుత్వన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున అభ్యర్థించామని, అలా చేయటం వలన రైతులకు ఆర్థికంగా చేయూత అందించిన వారిమవుతామని వివరంగా కేంద్రానికి తెలిపామన్నారు. అయినప్పటికీ రైతుల ఆకాంక్షలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం తగ్గించడం బాధాకరమని ఈ నిర్ణయం వలన ఆయిల్ ఫామ్ రైతులకు గెలల ధరలు తగ్గటంతో పాటు, కొత్తగా పంట చేపట్టవలసిన రైతులపై తీవ్ర ప్రభావం చూపిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు అనేక ప్రోత్సాహక కార్యక్రమాలతో పాటు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తూ రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుఖాన్ని తగ్గించాలని ఆలోచన సరైన కాదన్నారు. ప్రస్తుతం ఆయిల్ ఫామ్ సాగు మంచి దశలో ఉన్న నేపథ్యంలో పలు రాష్ట్రాలు రైతులకు తగిన ప్రోత్సాహం కల్పిస్తూ పంట సాగు పెంపుపై దృష్టి సారిస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం చేయూత అందించాల్సింది పోయి రైతుల నమ్మకాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. స్వదేశీ నూనె ఉత్పత్తిని ప్రోత్సహించాలన్న కేంద్ర రాష్ట్రాల విధానాలకు ఈ ప్రకటన విరుద్ధంగా ఉంటుందన్నారు. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని పునః సమీక్షించాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ లకు లేఖలు రాసినట్లు తెలిపారు. రైతులను ఆర్థికంగా ఆదుకుంటూ వారికి భరోసా కల్పించేందుకు ఆయిల్ ఫామ్ వంటి నూనె పంటల ఉత్పత్తికి భరోసా కల్పించే విధానాలను అమలు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నామన్నారు.

## ఐటీడీఏలో గిరిజన మ్యూజియం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

(మొదటి పేజీ తరువాయి...)

ట్రైబల్ మ్యూజియం, పర్యాటకులకు కనువిందు కలిగించేలా రూపొందించి గత నెల 7న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు చేతులమీదుగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఆనాటి నుంచి నేటివరకు సందర్శకులు, పర్యాటకులకు తండోపతండాలుగా వచ్చి గిరిజన మ్యూజియంలో ఆదివాసీ వంటకాలను రుచిచూస్తున్నారని, ఎంతో ఆహ్లాదం పొందుతున్నారన్నారు. ఇటీవల కాలంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి సీతక్కలు మ్యూజియం సందర్శించి పాతతరం కళాఖండాలను చూసి అన్ని ఐటీడీఏల్లో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుకు ఆదేశాలు జారీచేస్తామని చెప్పడం జరిగిందన్నారు. శుక్రవారం హైదరాబాద్లో తాజ్బంజారాలో మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ న్యూఢిల్లీ వారు ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్కు తనకు ఆహ్వానం పలికారని, అక్కడ గిరిజన సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, మ్యూజియం ఏర్పాటు, అభివృద్ధి తదితర విషయాలు వివరించడం జరిగిందన్నారు. మ్యూజియం అభివృద్ధి కోసం రూ. కోటి నజరానా ప్రకటించి తనను సత్కరించడం ఆనందంగా ఉందన్నారు.

# ఆత్మగౌరవం, సమ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 31, ప్రజా జ్యోతి:** పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయకుండా ప్రజలను మోసం చేశారని, తాము ప్రజా ప్రభుత్వంలో సబ్ ప్లాన్ నిధులు తూచా తప్పకుండా ఖర్చు చేస్తున్నామని, సబ్ ప్లాన్ కింద గిరిజనులకు 17,169 కోట్లు కేటాయించామని, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు, శనివారం పాల్వంచ మండల పర్యటనలో భాగంగా మండల పరిధిలోని కిన్నెరసాని గ్రామంలో ఏర్పాటు చేసిన ఆదివాసీల శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో పాటు రాష్ట్ర పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రఘురాం రెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు లు పాల్గొని మాట్లాడారు , ముందుగా మంత్రులు శిక్షణ శిబిరానికి చేరుకోగానే

పోలీసులు చేపట్టిన గౌరవ వందనములు స్వీకరించారు, అదేవిధంగా గిరిజనులు సాంప్రదాయాలతో మంత్రులకు ఘనంగా స్వాగతం పలికారు , అనంతరం జరిగిన సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయని 1,296 కోట్ల నిధులు క్యారీ ఫార్వర్డ్ చేశామన్నారు, ఆత్మగౌరవం, సమ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని, అందుకు అనుగుణంగా పథకాలు ప్రవేశ పెట్టామని, ప్రతిదరఖాస్తును ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నా మనీ, ఏ ఇంటికి ఏ పథకాలు అందుతున్నాయి, ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందో పూర్తి వివరాలను త్వరలో ఇంటింటికి పంపిణీ చేస్తామని, నాయకులుగా సంక్షేమ పథకాల పై ప్రచారం చేయాలని, అర్హులతో దరఖాస్తులు చేయించాలని, గిరిజనుల అవసరాలు ఏంటో తెలుసుకొని ఆ వర్గాల నాయకులను ఒకచోట చేర్చి ఏఐసిసి ద్వారా అమలు చేసేందుకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు, ధరణి పేరుతో అసైన్డ్ భూములను హస్తగతం చేసుకుంటుంటే ఆందోళనలు చేశాం ధరణిని బంగాళాఖాతంలో వేస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చాం భూభారతి చట్టాన్ని తెచ్చామని, రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకంలో గిరిజనుల కోసం ప్రత్యేకంగా వెయ్యి కోట్ల నిధులు. దేశ చరిత్రలోనే ఒక మైలురాయిగా ఉంటుందన్నారు, అడవి బిడ్డలు ఆత్మగౌరవంతో బతికేందుకు ఇందిరా సౌర గిరిజన వికాసం తీసుకువచ్చాం. 6.70 లక్షల ఎకరాలను 12,500 కోట్లు ఖర్చు చేసి సాగులోకి తీసుకొస్తామని, గిరిజనుల హక్కులు ఆత్మగౌరవం కాపాడేందుకే నల్లమల్ల డిక్లరేషన్ తీసుకు రావడం జరిగిందని, టిఆర్ఎస్ పాలనలో సబ్ ప్లాన్ నిధులు ఏమాత్రం ఖర్చు చేయలేదని , ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక సబ్ ప్లాన్ నిధులను తూచా తప్పకుండా ఖర్చు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో గిరిజనులకు సబ్ ప్లాన్ కింద 17,169 కోట్లు ఖర్చు చేస్తున్నామని, గతంలో మిగిలిన 1,296 కోట్ల నిధులను క్యారీ ఫార్వర్డ్ చేస్తున్నామని తెలిపారు. సబ్ ప్లాన్ ద్వారా పథకాలకు నిధులు కేటాయిస్తున్న విషయాన్ని ఇంటింటికి తీసుకువెళ్లాలని శిక్షణకు హాజరైన నాయకులను కోరారు. ఆత్మగౌరవం, సమ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే సాధ్యం.. అందుకు అనుగుణంగా పథకాలు ప్రవేశపెట్టాం. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాం అన్నారు. నివసించేందుకు ఇందిరమ్మ ఇల్లు, అనారోగ్యం పాలైతే పది లక్షల వైద్య పరిమితి కలిగిన ఆరోగ్యశ్రీ, ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు రాని వారికి రాజీవ్ యువ వికాసం వంటి స్వయం ఉపాధి పథకాలు, విదేశాల్లో చదువుకునే వారికి ఓవర్సీస్ స్కాలర్షిప్, గిరిజనులు భూములు సాగు చేసు

కునేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం, పంటలకు గిట్టుబాటు ధర, పామాయిల్ వంటి పంటలకు బై బ్యాక్, సన్నధాన్యానికి బోనస్.. వృద్ధులకు పెన్షన్ ఇలా ఏ ఒక్కరిని వదలకుండా సంక్షేమానికి కట్టుబడి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడానికి ఆత్మగౌరవ నినాదం, 85% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలకు ప్రతిఫలాలు దక్కాలని ఆలోచనతో సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని

ఇచ్చారు, టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిధులు రాలేదని, ఆత్మగౌరవం అంతకన్నా దక్కలేదని డిప్యూటీ సీఎం ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ఆత్మగౌరవం, సమ సమాజం సాధ్యమని మొన్నటి ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ను గెలిపించుకున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. జల్, జంగల్, జమీన్ , ధన్యవాదాలు భూమి వంటి ఉద్యమ ఆకాంక్షలను చట్టాలుగా చేర్చి భూ సంస్కరణలు, కౌలుదారు చట్టం ద్వారా తెలంగాణలో ఆత్మగౌరవంతో బతికేలా గత కాంగ్రెస్ ప్రభుత్వాలు చేశాయి అన్నారు. ధరణి పేరుతో రాష్ట్రంలోని భూములను హస్తగతం చేసుకోవడం అన్యాయమని ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని ఎన్నికల ముందు చెప్పాం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం అని తెలిపారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రెసిడెన్షియల్ పాఠశాలలకు నిధులు కావాలని అడిగిన ఇవ్వలేదు ప్రజా ప్రభుత్వం రాగానే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభిస్తున్నాం, సంక్షేమ విద్యార్థుల డైట్ చార్జీలు 40% కాస్మోటిక్ ఛార్జీలు 25% పెంచామని, మరమ్మతులు చేపట్టాల్సిన పాఠశాలల భవనాలకు సంబంధించి నివేదిక అడిగాం అది రాగానే సీఎం దృష్టికి తీసుకువెళ్లి విధులు మంజూరు చేయించేందుకు

కృషి చేస్తామన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను చూస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకంలో గిరిజనుల కోసం వెయ్యి కోట్లు కేటాయించాం దేశ చరిత్రలోనే ఇది ఒక మైలు రాయిగా మిగులు పోతుం దన్నారు, అడవి బిడ్డలు ఆత్మగౌరవంతో బతికేందుకు 2006లో అటవీ హక్కు చట్టం కింద గిరిజనులు సాగు చేసుకుంటున్నా భూములకు

కేంద్రంలోని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం

పట్టాలు ఇచ్చింది. అడవి హక్కుల చట్టం కింద వచ్చిన భూములను సాగు చేసుకునేందుకు గిరిజనులు వెళితే

మహిళలని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టిన చరిత్ర గత పాలకులది అని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో గిరిజనుల ఆధీనంలో ఉన్న 6.70 లక్షల ఎకరాలు సాగులోకి తెచ్చేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం అనే పథకాన్ని తీసుకు వచ్చామని తెలిపారు. ఈ పథకం ద్వారా గిరిజనులకు ఉచితంగా పంపు సెట్లు, సోలార్ విద్యుత్తు, సాగు చేసుకునేందుకు అవకాడో పామాయిల్ లాంటి మొక్కలను ఉచితంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇచ్చిన పట్టాలతో పాటు ఆత్మగౌరవంతో బతకడానికి గిరిజనులకు నిధులు కేటాయించామ కేటాయించా మనీ, నల్లమల డిక్లరేషన్తో పనులు మొదలు పెట్టామని తెలిపారు. తాను డిప్యూటీ స్పీకర్ గా ఉన్న సమయంలోనే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ను అసెంబ్లీలో ఆమోదింప చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 22,500 కోట్లతో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్లను నిర్మిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో 90 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నాం ఇందుకుగాను ప్రభుత్వం 13,500 కోట్లు వెచ్చిస్తుందని వివరించారు.

200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకంతో తిరిగిన కుటుంబాలు నూటికి నూరు శాతం లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను నాయకులు ఇంటింటికి తీసుకువెళ్లాలి, అర్హులైన వారితో దరఖాస్తులు చేయించాలని డిప్యూటీ సీఎం కోరారు. ప్రతి ఇంట్లో ఏ ఏ పథకాలు అందుతున్నాయి, అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుంది, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ, యువ వికాసం వంటి పథకాలకు సంబంధించిన సంపూర్ణ సమాచారాన్ని రూపొందిస్తున్నా మన్నారు ,

ఈ వివరాలను ఇంటింటికి చేరుస్తామని, పార్టీ నాయకులు ఈ సమాచారాన్ని ఉపయోగించుకొని విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ సీఎం కోరారు. అనంతరం ఆదివాసి గిరిజనుల శిక్షణ తరగతుల ఆవరణలో మంత్రులు పెరివిగా మొక్కలు నాటారు , అదేవిధంగా మంత్రులు పాల్వంచ మండలం పర్యటన తెలుసుకున్న వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు పాల్వంచ మండలం ఏజెన్సీ ప్రాంతం కావడంతో మంత్రులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ భారీ బందోబస్తును నిర్వహించారు ,ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం, వర్క్ షాప్ లను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

(మొదటి పేజీ తరువాయి...)

ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. సింగరేణి చైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ ఎంతో ఆనందకరమైన రోజు అని సింగరేణి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు, సహాయ సహకారాలు, ప్రోత్సాహం ఉంటుందన్న భరోసా నింపేందుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి సింగరేణీయులందరి తరుపున కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. సింగరేణి ఉత్పత్తి చేసి సరఫరా చేస్తున్న బొగ్గుతో దేశంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలతో పాటు సిమెంట్ , స్పాంజ్ ఐరన్, హెవీ వాటర్ ప్లాంట్ , సిరామిక్స్, ఫార్మా తదితర 2 వేల కంపెనీల మనుగడ కోసం అక్కడ పనిచేస్తున్న లక్షలాది మంది ఉపాధికి బాటలు వేస్తోందని తెలిపారు. సింగరేణి అంటే బొగ్గు ఉత్పత్తి చేసే కంపెనీగా చాలా ఏళ్లుగా గుర్తింపు ఉందని, కానీ నేడు మనం చేపట్టిన వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి కాలరీస్ అంటే థర్మల్ విద్యుత్ రంగంలోనూ, సోలార్ విద్యుత్, ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోనూ తనదైన మార్కును చాటుతోందన్నారు. దేశంలోని బొగ్గు సంస్థల్లో థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి రంగంలోకి అడుగు పెట్టిన తొలి బొగ్గు కంపెనీగా గుర్తింపు పొందిందని తెలిపారు. రాష్ట్ర ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి థర్మల్ ప్రాజెక్టు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. శనివారం కొత్తగూడెం 3ఇంక్లైన్ నందు నిర్మించిన జనరల్ మేనేజర్ కార్యలయం ఏరియా వర్క్ షాప్ లకు దాదాపుగా 7.66 కోట్ల వ్యయంతో నిర్మించమని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక, ప్రణాళిక ఇంధనశాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లుతో పాటు కొత్తగూడెం శాశన సభ్యులు కునంనేని సాంబ శివ రావు , వైరా శాశన సభ్యులు రాందాస్ మాలోత్ , కొప్పుల రాజు, ఎస్ సి & ఎస్ టి, ఓ బి సి నేషనల్ కొర్డినేటర్, సింగరేణి సి&ఎం డి ఎన్.బలరామ్, భద్రాద్రి జిల్లా ఎస్ పి బి. రోహిత్ రాజు, ఐ పి ఎస్, డైరక్టర్(ఈ&ఎం) డి.సత్యానారాయణ రావు , డైరక్టర్(ఆపరేషన్ ) ఎల్.వి. సూర్యనారాయణ , డైరక్టర్(పా) & (పి&పి) కొప్పుల వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం ఏ ఐ టి యూ సి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యూ సి జనరల్ సెక్రటరీ బి.జనక్ ప్రసాద్, సి ఎం ఓ ఏ ఐ వైస్ ప్రెసిడెంట్ పి. రాజీవ్ కుమార్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెమ్ రాజు, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జున రావు, కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ ఎం డి. రజాక్, అధికారులు, పోలీస్ సిబ్బంధి, ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అభయ ఆంజనేయ స్వామి శిలా విగ్రహ ప్రతిష్ఠ

- వేద సంకల్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో







**అన్నపురెడ్డిపల్లి, మే 31, ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని సీతారామచంద్ర స్వామి వారి ఆలయం నందు శనివారం 11 అడుగుల ఎత్తయిన కృష్ణసిలతో తయారు చేయబడిన దివ్య మంగళ అభయ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట వేద సంకల్ప సేవ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో వైభవపీతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్మార్తగమ విధానంలో త్రయాహ్నిక దీక్ష పూర్వకంగా, సప్తాహ పాఠాలు, వేద పారాయణం, వివిధ రకముల హోమములతో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించబడినవి. రామాలయం కమిటీ ఆధ్వర్యంలో వేద సంకల్ప సేవా ట్రస్ట్ సహాయ సహకారాలతో దిగ్విజయంగా పూర్తి చేశారు. సేవా ట్రస్టును అన్నపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకుడు బండి రాజశేఖర్ రెడ్డి స్థాపించి సంస్థ ద్వారా దేశవ్యాప్తంగా ధార్మిక కార్యక్రమాల ను,ఆలయ నిర్మాణాలను, వేద పాఠశాల నిర్మించడంలో పేద బ్రాహ్మణులకు భుక్తి అందించడం కొరకు ధర్మ పరిరక్షణ ధ్యేయంగా, సనాతన ధర్మం కాపాడే దిశగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ తన సొంత గ్రామంలోని రామాలయం నందు ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరిపించుటలో కృత కృత్యులయ్యారు. ఈ రామ కార్యానికి సహకరించిన వారికి అన్నపురెడ్డిపల్లి భక్త ప్రజానికం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రామాలయం కమిటీ సభ్యులు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసి స్వామి వారి విగ్రహ ప్రతిష్టను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు



**భద్రాచలం కల్చరల్ , మే 31(ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అర్చకులు శనివారం స్వర్ణతులసి పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం రామయ్యకు పట్టాభిషేక కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పిద్దాం

- టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు పిలుపు
- నమోదు కొరకు ప్రచార జాతా



**పాల్వంచ,(టౌన్), మే 31, ప్రజాజ్యోతి :** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం . వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతా పాల్వంచ మండలంలోని రంగాపురం, జగన్నాధపురం, బస్టాండ్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, దమ్మపేట సెంటర్ తదితర ప్రాంతాలలో జీపు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచాలని కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. గుడి, మసీదు,చర్చిల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమై బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు జిల్లాలో ప్రచారం నిర్వహిస్తాయని తెలియజేశారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని,చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు – మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆట పాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపు దిద్దుకుంటున్నాయని తెలిపారు. మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది. కనుక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచార జాతాలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్ . వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి ఎస్కే పాషా, పాల్వంచ మండల అధ్యక్షులు ఏ విజయభాస్కర్, సీనియర్ ఉపాధ్యాయులు ఏ నరసింహారావు, మండల బాధ్యులు హరి సింగ్, ఈరు కృష్ణ, రహీముద్దీన్, ములకలపల్లి మండల అధ్యక్షులు కిషోర్, అంబ్రిక జాదవ్, ఎన్ శ్రీనివాస్ , ఎం రాజులు, అశ్వాపురం మండల బాధ్యులు బి మంగీలాల్, లు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న జరభద్రం..!

- పశువులను రోడ్డుపై తిరగకుండా చూసుకోవాలి: ఎస్సై ఎ. రాజేందర్





**టేకులపల్లి,మే12,ప్రజాజ్యోతి :** సాగుకాలం వచ్చింది రైతన్న జరభద్రం పశువులు రోడ్డుమీద తిరగడం, రోడ్డుపైనే తిష్ట వేయడం ప్రమాదకరం అని, ట్రాఫిక్కు ఆటంకం కలిగిస్తుందని,రైతులు వారి వారి పశువులను రోడ్లపై ఉండకుండా ఇండ్లలకు తీసుకొని వెళ్లి కట్టేసుకోవాలని టేకులపల్లి ఎస్సై ఎ.రాజేందర్ అన్నారు.930 పి వ జాతీయ రహదారిపై పశువుల మంద తిరుగుతూ తిష్ట వేస్తున్నాయి. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న పెంపుడు పశువులు ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కల్పించడంతోపాటు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి అన్నారు. రోడ్లపైకి రాకుండా పశువులను కట్టేసుకోకపోతే, పశువుల యజమానులకు చట్టం ప్రకారం యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రమాదంలో పశువులు చనిపోతే రైతులకు తీరని నష్టం జరుగుతుందని వారు అన్నారు. ఆవులు, ఎద్లు, గేదెలు వల్ల రోడ్డు ప్రమాదంలో ఇటీవల టేకులపల్లి మండలం చెందిన ఇద్దరు వ్యక్తులు వారి కుటుంబాలకు దూరం కావడం జరిగిందని వారు తెలిపారు. మీ పశువులను మీ ఆధీనంలో ఉంచుకోవాలని వారు తెలిపారు.ఒకవేళ నీ వ్యవసాయానికి సంబంధించిన పశువులను ఇటీవల హైపర్ గా వాటిని దొంగలించుకుని పోతున్నారు అని వారు తెలిపారు. వీటన్నిటికంటే మనం జాగ్రత్తగా ఉండడం మంచిది అని వారు తెలియజేశారు.

## టేకులపల్లిలోని పలు గ్రామంలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడులు



**టేకులపల్లి,మే31,ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో జిల్లాఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం ఎస్సై గౌతమ్ ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించారు. బిల్లుడు తండ, జెండాల తండ, సీతారామపురం, ముత్యాలంపాడు, టేకుల పల్లి గ్రామాలలో దాడులు నిర్వహించగా ఐదు లీటర్ల నాటు సారా లభ్యమైనది. లభ్యమైన నాటు సారాను స్వాధీన పరుచుకొని, ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో సిబ్బంది రామకృష్ణ గౌడ్, వెంకటనారాయణ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండగగా బాల పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రాణ ప్రతిష్ట...





- వైభవోపేతంగా జీవ ధ్వజస్థంబ ధార్మిక క్రతువు.

**అన్నపురెడ్డిపల్లి, మే 31, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపు రెడ్డిపల్లి మండలంలోని ఆదివాసీల గ్రామం తొట్టిపంపు గ్రామంలో అంగరంగ వైభవంగా,కనుల పండుగ గా వేదమంత్రోచరణతో మార్మోగింది. శ్రీ బాల పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన ఆలయ అభివృద్ధి వ్యయ ప్రధాత, ధర్మకర్త హరిహర ఫౌండేషన్ వ్యవ స్థాపకులు మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూజ కార్మిక క్రతువును అత్యంత వైభవంగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయంలో జీవ ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్ఠన పురస్కరించుకొని మహిళలు అమ్మవారికి బోనం నైవేద్యంగా



సమర్పించి మొక్కులు చెల్లించుకు న్నారు. ఈ నేపథ్యంలో యాగశాల నందు 30 మంది పుణ్య దంపతులు హోమంలో పాల్గొని భక్తి శ్రద్దలతో విశేష పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణ తో గ్రామంలో యావత్తు భక్తుల కోలా హలం తో పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రాణ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభ వోపేతంగా నిర్వహించారు. భక్తులు పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు కొట్టి, నైవేద్యంగా బోనంను సమర్పించి, జీవ ధ్వజస్తంభం వద్ద నవధాన్యలు పోసి మొక్కులు చెల్లిం చుకున్నారు. ఈ ధార్మిక విశిష్ట కార్యంలో వివిధ గ్రామాల భక్తులు, బంధువులతో ఆలయ ప్రాంగణం జన సంద్రంగా మారింది. ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూసిన ఈ దైవ కార్యంలో ముఖ్యంగా ఆడపడుచులు పెద్దఎత్తున భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నివేదనలు సమ ర్పించుకున్నారు. విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు వేములూర్ నరేష్, ఆదివాసీ నేతలు, గ్రామ పెద్దలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే తాటి ప్రారంభించారు. అమ్మ వారి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతి ష్ఠానంతరం పూర్ణహుతి కార్యక్రమాన్ని మారగాని శ్రీనివాసరావు చేతుల మీదగా నిర్వహించారు. వివిధ గ్రామాల వేలాది మంది భక్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని అమ్మ వారికి పూజలు చేసి తీర్ధ ప్రసాదాలు,మహా అన్న దానం ను స్వీకరించారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

- లబ్ధిదారుల ఎంపిక పార దర్శకంగా ఉండాలి
- సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ నాయకులు గోకినేపల్లి ప్రభాకర్, నూపా భాస్కర్
- మాస్ లైన్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన




**ములకలపల్లి, మే 31, ప్రజాజ్యోతి:** ఎన్నిక ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్సన నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలో ని పార్టీ కార్యాలయంలో మండల కమిటీ నాయకురాలు కల్లూరి పద్మ అధ్యక్షతన అరుగ్యారెంటిల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్ లు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫ లమైందని అన్నారు. రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన నేటికి సక్రమంగా అమలు చేయలేదని అన్నారు. ప్రతి మహిళకు 2500 రూపాయల హామీతో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కావస్తున్నా ఇంత వరకు దాని ఊసే లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఎంపికలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. న్యాయ బద్దంగా అధికారులు, గ్రామ స్థాయిలలో ఉన్నాటువంటి కమిటీలు అర్హులను ఎంపిక చేయడం మానేసి అధికారులు కూడా అధికార పార్టీ కార్యకర్తలా వ్యవహరింస్తూ, ప్రభుత్వ కార్యా లయాలను సైతం అధికార పార్టీ కార్యా లయాలుగా మార్చారని, అధికారిక కార్యక్రమాల్లో అర్హత లేకపోయినా కాంగ్రెస్ పార్టీ నాయకులను స్టేజిల పైన కూర్చోబెట్టి కార్యక్రమాలు నిర్వహిస్తూ, మండలంలోని అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గా వ్యవరిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం ఫోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజన రైతులను ప్రోత్సహిస్తే ప్రజా ప్రభుత్వం అని చెప్పే రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పోడు భూములను దున్నకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంతున్నారని, ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటే అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ పథకాల లబ్దిదారుల ఎంపికలో అధికార పార్టీ జోక్యం లేకుండా ఎంపిక చేసి అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని, పోడు రైతులను ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులకు గురిచేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. లేని ఏడల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం స్థానిక తహశీల్దార్ గన్యా కు సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్,□కల్లూరి కిషోర్, మండల నాయకులు నూపా సరోజని,నకిరకంటి నాగేశ్వరరావు, బండారు నాగేంద్రబాబు, పద్దం లక్ష్మణరావు, ఓరుగంటి శ్రీను, శాస్త్రబోయిన వెంకటేశ్వరరావు, కారం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక సొసైటీలలో రెడ్డీల పెత్తనం

- - ఆదివాసీలను అడ్డం పెట్టుకొని దోచుకుంటున్న ఆంధ్రాకాంట్రాక్టర్లు
- - అభివృద్ధికి దూరమవుతున్న ఆదివాసీలు
- - సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నేత ముసలి సతీష్



**చర్ల, మే31, ప్రజాజ్యోతి:** ఆదివాసీ ప్రజల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన ఇసుక సొసైటీలలో రెడ్డీల పెత్తనం ఏంటని, ఆదివాసి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుని, మంత్రి సీతక్కని న్యూడెమోక్రసీ నేత కామ్రేడ్ ముసలి సతీష్ సూటిగా ప్రశ్నించారు. ఆదివాసీ ప్రాంతమైన చర్ల మండలాన్ని ఆంధ్రాకాం ట్రాక్టర్లకు తాకట్టు పెట్టారని ఆదివాసీ గిరిజన సొసైటీ ర్యాంపుల్లో ఆంధ్రా కాంట్రాక్టర్ల ఆగడాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏజెన్సీ ఇసుకను ఆంధ్రారెడ్లకు దోచిపెడుతుండని విమర్శించారు. ఆదివాసీ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఆదివాసీ ఆడబిడ్డ ములుగు ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కలకు ఆదివాసీ ప్రజల అభివృద్ధిపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా భద్రాచలం నియోజకవర్గంలోని ఇసుక రిచ్ లను సంద ర్శించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం అన్నారు. చర్ల మండలంలో ఆంధ్రా కాంట్రాక్టర్ల ఆగడాలు శృతిమించి పోతున్నాయని మండిపడ్డారు. ఆదివాసీ చట్టాలను లెక్కచెయ్యని ఆంధ్రా కాంట్రాక్టర్లు పరిమితికి మించి ఇసుక తవ్వకాలు జరుపుతూ అక్రమ మైనింగ్ కు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆదివాసీ సొసైటీ సభ్యులతో పాటు ఆదివాసీ ప్రజానికానికి అందాల్సిన రోజువారీ ఉపాధి ఎక్కడ పోయిందని నిలదీశారు. నిత్యం జేసిబీలు, టిప్పర్ల మోతతో గోదావరి తీరం మొత్తం దద్దరి ల్లుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ సంపదను లూటీ చేసిన ఆంధ్రా బడాబాబులు నేడు పోరాడి సాధించుకున్న తెలంగాణలో సైతం అదే పంథాను కోన సాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంపదను తమ సామాజిక వర్గమైన రెడ్లకు దోచిపెడు తున్నాడని అనడానికి చర్ల మండలంలో గల ఇసుక ర్యాంపులు చూస్తే ఇట్టే అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసినందుకు తెలంగాణ ప్రజానీకం సిగ్గుపడుతుందని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కూడా మైనింగ్ ను ఆంధ్రా ప్రాంతానికి చెందిన వ్యక్తులకు దోచి పెట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా అదే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు ఏ పార్టీ ముఖ్యం కాదని, తాము ఏ పార్టీకి కొమ్ముకాయమని ఆదివాసీ ప్రజల అభివృద్ధే సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ లక్ష్యమని అన్నారు. మొదట్లో ర్యాంపుల్లో అక్రమాలు కట్టడి అంటూ రేవంత్ సర్కారు చేసిన హడావుడి ఇప్పుడు ఏమైందని ప్రశ్నించారు. ఆదివాసీ ప్రాంతం, ఆదివాసీ ప్రజల అభివృద్ధిపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఆదివాసీ చట్టాలను ఉల్లంఘించిన రెవిన్యూ, మైనింగ్, టిజిఎండిసి శాఖలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని న్యూ డెమోక్రసీగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వం పతనం భద్రాచలం గడ్డ నుండే మొదలవుతోందని అన్నారు. వింత పోకడకు ఏ రోజుకైన పతనం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆదివాసీ చట్టాల ఉల్లంఘనలు ఆపాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేనియెడల ఆదివాసీ గిరిజన ప్రజలను కూడగట్టి ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మట్ట నరసింహారావు, జోగారావు, రమేష్, రమాదేవి, కమల, సరిత తదితరులు పాల్గొన్నారు.